ప్రజాశక్తి

బుధవారం 13 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మార్పులపై ఉత్కంఠ

- ఇప్పటికే ఉమ్మడి ప్రకాశంలో మూడు స్థానాల్లో వైసిపి అభ్యర్థులు ఖరారు
- మిగతా చోట్ల జరిగే మార్పులు ఎలా ఉంటాయనే దానిపైనే చర్చ
- పార్టీ ఆదేశాలే శిరోధార్యమంటున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధిష్టానం చేపడుతున్న మార్పులపై వైసిపిలో ఉత్కంఠగా చర్చ సాగుతోంది. ఎవరికి టిక్కెట్టు దక్కుతుంది? ఎవరు ఔట్ అవుతారనే దానిపైనే ఇప్పుడు నేతలు దృష్టి సారించారు. తెలంగాణా ఎన్నికల తర్వాత వైసిపి అధిష్టానం కొన్ని కఠిన నిర్ణయాలకు తెర లేపింది. సిట్టింగు ఎమ్మెల్యేలను, ఇన్‌ఛార్జిలను భారీగా మార్చే దిశగా చర్యలు చేపట్టింది. తప్పించే వారిని పిలిచి స్వయంగా మాట్లాడుతున్నారు. సిఎం జగన్ వారికి పరిస్థితిని చెప్పి తప్పుకోవాలని సూచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ఈ మార్పులు జరుగుతున్నాయి. పార్టీకి విధేయులుగా ఉన్నవారిని ▶ 2లో

బాలినేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి సురేష్, ఎంపీ మాగుంట

ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

5లో

కదం తొక్కిన అంగన్‌వాడీలు

- కనీస వేతనం రూ.26 వేలివ్వాలి
- హామీలు నెరవేర్చకుంటే పోరు ఉధృతం
- ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సిఎం జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు కదంతొక్కారు. ఒంగోలుతో పాటు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తామని హెచ్చరించారు.

సిఎం జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని, అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించా లని కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా ఒంగోలు ఐసిడిసి జిల్లా కార్యాలయం వద్ద, ఒంగోలు అర్బన్ రూరల్ ప్రాజెక్టుల వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి కెవి సుబ్బమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ ఇచ్చిన హామీలను సిఎం జగన్మోహన్‌రెడ్డి తుంగలో తొక్కారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి జగన్ 'మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పక్కనే తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు వేతనం చెల్లిస్తాం' అని, 'సమస్యలన్నీ ▶ 2లో

ఒంగోలులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

బాపట్లలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

వైసిపికి రాజీనామాల సెగ.!

- రేపల్లెలో డాక్టర్ గణేష్‌కు ఇన్‌ఛార్జి బాధ్యతలు..
- నిరసన తెలిపిన మోపిదేవి అనుచరులు
- పార్టీ పదవులకు 150 మంది రాజీనామా..

పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు పత్రాలు చూపిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

వైసీపీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జి మార్పు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగిస్తోంది. రేపల్లె ఇన్‌ఛార్జి మార్పుపై అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి పార్టీ శ్రేణులు ఆందోళన చెంది.. నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. డాక్టర్ ఈవూరి గణేష్‌ను రేపల్లె వైసీపీ ఇన్‌ఛార్జిగా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో వైసీపీ శ్రేణులు ఆందోళన బాట పట్టాయి. మోపిదేవి అనుచరులు మొత్తం 150 మంది రాజీనామా చేశారు.

నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు సుమారు 2,22,481 మంది ఉన్నారు. అత్యధిక ఓట్లు కలిగివున్న సామాజిక వర్గాలలో మొదటి మూడు స్థానా లలో వరుసగా గౌడ సామాజికవర్గం ఓటర్లు 40,500, కాపు సామాజికవర్గం ఓటర్లు 40,000, ఎస్సీ సామాజికవర్గం ఓటర్లు 35,000 మంది ఉన్నారు. ఈ సారి ఎలాగైనా రేపల్లె తీర ప్రాంతంలో వైసీపీ జెండా ఎగరవెయ్యాలని నేరుగా సీఎం జగన్ రంగంలోకి దిగారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణకు (పల్లెకారుల సామాజికవర్గం) పార్టీలో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ గౌడ సామాజికవర్గానికి దగ్గర కాలేకపోయారు. దీంతో రెండుసార్లు వైసిపి రేపల్లెలో ఓటమిపాలు కావాల్సి వచ్చింది. దీంతో ప్రస్తుత టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యనారాయణ (గౌడ సామాజికవర్గం)ని ఈ సారి ఎలాగైనా ఓడించాలని అదే సామాజికవర్గానికి చెందిన నేతనే జగన్ ఎంచుకున్నారు. దీనిలో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో అప్పటి కూచినపూడి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా 1985, 1989, 1994లో ఎమ్మెల్యేగా ఎంపికై, మంత్రిగా పనిచేసిన ఈవూరి సీతారావమ్మ తనయుడు డాక్టర్ ఈవూరు గణేష్ దంపతులను వైసీపీ అధిష్టానం పార్టీలోకి తీసుకుంది. స్వయంగా సీఎం జగన్ గత నెల 15న వారిని పార్టీలోకి సాదరంగా చేర్చుకున్నారు.

అప్పట్లో ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా..

గౌడ సామాజిక సామాజికవర్గానికి చెందిన డాక్టర్ గణేష్ 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. అప్పటి నుండి రాజకీయాలకు దూరంగా ఉంటూ వైద్య వత్తిలో కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక వైసిపి ఇన్‌ఛార్జి, ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు 2019 ఎన్నికల్లో ఓటమి చెందడంతో వైసీపీ అధిష్టానం రేపల్లె నియోజకవర్గంలో ఈసారి ఎలాగైనా వైసీపీ జెండా ఎగుర వేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో డాక్టర్ ఈవూరి గణేష్‌ను పార్టీలోకి తీసుకుని ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించింది. మోపిదేవికి రాజ్యసభ సభ్యత్వం ఉండటంతో అతని స్థానంలో ఈవూరు గణేష్ అవకాశం ఇచ్చేందుకు పార్టీలో తీసుకున్నారనే ప్రచారం అప్పట్లో జోరుగా సాగింది. నేడు ఇన్‌ఛార్జిగా ప్రకటించడంతో మోపిదేవి అనుచరుల్లో కలవరం మొదలైంది.

150 మంది నాయకుల రాజీనామా..

గణేష్‌ను రేపల్లె ఇన్‌ఛార్జిగా ప్రకటించడంతో రేపల్లె ,చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం, మండలాలకు చెందిన 150 మంది గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు రాజీనామా చేశారు. పార్టీలోని పదవులకు రాజీనామా చేసిన వారిలో నగరం జడ్పీటిసి మాన్యం నాగమణి, ▶ 2లో

ఆయువు తీసిన అప్పులు

- ఇటీవల తుపానుతో మరిన్ని కష్టాలు
- అప్పుల బాధతో అన్నదాత ఆత్మహత్య

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మృతిచెందిన రమణయ్య

అసలే రెండేళ్లుగా వ్యవసాయం కలిసి రాలేదు. ఈ సారైనా పంట దిగుబడి బాగా వచ్చి.. మంచి ధర వస్తే అప్పులు తీర్చేద్దామను కున్నాడు ఊహించిన విధంగా ఇటీవల వచ్చిన తుపానుతో వేసిన పంటలన్నీ నీటమునిగాయి. దీంతో కష్టాలతో పాటు అప్పులూ అధికమయ్యాయి. అప్పుల బాధ తాళలేక త్రిపురాంతకం మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన కటికి రమణయ్య (54) ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఏడాది సొంత పొలం 1.50 ఎకరాల్లో వరి పంటను, కౌలుకు తీసుకొన్న మరికొంత భూమిని తీసుకొని మిర్చి సాగు చేశారు. ఈ సాగుకు కూడా అప్పులు చేశారు. పాత అప్పులతో కలిపి మొత్తం అప్పు రూ.16 లక్షలు తేలింది. కాగా ఈ ఏడాది సాగు చేసిన మిరప, వరి పైర్లు తుఫాను కారణంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి. తన పొలం ఆన్‌లైన్‌లో లేకపోవడంతో పంట నష్టం రాసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో అప్పులు ఎలా తీర్చాలని తీవ్ర మనస్తాపం చెంది.. పురుగుల మందు పొలంలోనే తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కారం చేస్తాం' అని హామీలు ఇచ్చారన్నారు. వీటిని నమ్మిన అంగన్‌వాడీలందరూ ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సర కాలం పూర్తవుతున్న నేటికీ వారి సమస్యలు పరిష్కంరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ సెంటర్లకు తాళాలు వేసి తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలుపుతున్నామన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే రానున్న రోజుల్లో వారి పోరాటానికి సిఐటియు పూర్తి మద్దతు ఇస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ప్రశాంతి, కె.జయశ్రీ, హేమ, కె.శ్రీదేవి, పద్మ, శేషమ్మ, కె శ్రీదేవి, నాగేంద్రం, అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఖరి వల్లే సమ్మె

బాపట్ల: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు తీరేవరకు సమ్మెబాట తప్పదని, ప్రభుత్వ వైఖరి వల్లే సమ్మె చేయాల్సి వస్తోందని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రేఖ ఎలిజిబెత్ తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడుతూ న్యాయమైన అంగన్వాడీల సమ్మెకు ఉద్యోగులు, కార్మికులు మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ బాపట్ల ప్రాజెక్టు నాయకులు వసంతకుమారి, శైలశ్రీ, సీతా, సిఐటియు బాపట్ల పట్టణ కార్యదర్శి జె.శామ్యూల్ పాల్గొన్నారు.

వైసిపికి రాజీనామాల సెగ

(మొదటిపేజీ తరువాయి)

నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య చెరుకుపల్లి జడ్పీటీసీ మర్రివాడ పవన్, రేపల్లె ఎంపీపీ పెనుమాల సుశీల సుధాహాసన్, నగరం ఎంపీపీ చింతల శ్రీకష్ణయ్య, చెరుకుపల్లి ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, వైసిపి రేపల్లె రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, వైసిపి నగరం రూరల్ కన్వీనర్ జాలాది మునియా, నిజాంపట్నం రూరల్ కన్వీనర్ వీరంకి ముక్తేశ్వరరావు, చెరుకుపల్లి రూరల్ కన్వీనర్ పయనం ఏడుకొండలరెడ్డి, రేపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవగిరి సాంబశివరావు, నిజాంపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ బసవపున్నయ్య, రేపల్లె మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్లు ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్తా, వైసిపి రేపల్లె పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

పంట నష్టం అంచనాల పరిశీలన

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పంట నష్టం అంచనాలను పగడ్బందీగా తప్పులు లేకుండా రూపొందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్ సిబ్బందిని ఆదేశించారు. మిచౌంగ్ తుపాను నేపథ్యంలో మండలంలో పంట నష్టపోయిన వివరాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని కనగాల, గూడవల్లి గ్రామాలలో జరుగుతున్న నష్ట జాబితా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వివరాలను ఎటువంటి అపొర్థాలకు, తావు లేకుండా రూపొందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి టి బాలాజీ గంగాధర్, ఏఈఓ లు ప్రియాంక, మాధవి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి
- ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పాఠశాలకు కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ సంస్థ ఆధ్వర్యాన పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మంగళవారం అద్దంకి మండలంలోని విప్పర్లపాలెం ప్రాథమిక పాఠశాలకు 5వేల రూపాయల విలువ చేసే కుర్చీలు, రాత పుస్తకాలు, పలకలు, టిఎల్ఎం మెటీరియల్ సమకూర్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనూరాధ అధ్యక్షత వహించారు. శ్రీరామమూర్తి అద్దంకి నియోజకవర్గంలో పలు పాఠశాలలకు కావలసిన విద్యా విషయక సామగ్రిని సమకూర్చుతున్నారని అనూరాధ కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి గంగాధర్ మాట్లాడుతూ విద్యాపరంగా పుట్టంరాజు చేసిన కృషిని అభినందించారు. విద్యాలయాలను దేవాలయాలుగా భావిస్తూ రోటరీ ద్వారా పాఠశాలల భౌతికాభివృద్ధికి శ్రీరామచంద్రమూర్తి సహకరిస్తున్నారని రోటరీ సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు మలాది శ్రీనివాసరావు అన్నారు. చదువు వలనే పేదరికం పోతుందని, పిల్లలు శ్రద్ధ పెట్టి చదువుకోవాలని రిటైర్డ్ ఆర్‌జెడి డాక్టర్ యు దేవపాలన సందేశమిచ్చారు. అనంతరం దాత పుట్టంరాజును రోటరీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, రోటరీ కార్యదర్శి చప్పిడి వీరయ్య, నర్రా శ్రీలక్ష్మి, అన్నంగి సుబ్బారావు, జ్యోతి చంద్రమౌళి, కె నాగయ్య, చుండూరి మురళీసుధాకరరావు పాల్గొన్నారు.

ఇంకొల్లులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు మండల పరిధిలో అనధికారకంగా విద్యుత్తు వాడుతున్న వారికి అధిక విద్యుత్తు వాడుతున్న వారికి విజిలెన్స్ జరిమానాలు విధించినట్లు ఇంకొల్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రామకృష్ణ తెలిపారు. ఆకస్మిక తనిఖీలు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగాయని, 35 టీములు ఇందులో పాల్గొనగా 2,592 సర్వీసులు పరిశీలన చేసినట్లు తెలిపారు. రెండు మాల్ ప్రాక్టీస్ సర్వీసులకు ఒక్కొక్కరికి రూ.2,500 జరిమానా విధించినట్లు తెలిపారు. అధిక లోడు వాడుతున్న 79 మందికి 4,96,500 రూపాయలు విజిలెన్స్ అధికారులు జరిమానా విధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్షన్ విజిలెన్స్ ఏడిఈ, ఆపరేషన్ ఏడీలు ముగ్గురు, విజిలెన్స్ అధికారులు చీరాల డివిజన్ పరిధిలోని సిబ్బంది, పర్చూరు ఏడి ఎన్ రమేష్, చీరాల ఏడి టి శ్రీనివాసరావు, వేటపాలెం జె శ్రీనివాసులు పలువురు సిబ్బంది ఉన్నట్లు ఆయన తెలిపారు.

నాగండ్లలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్: కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు ఆధ్వర్యంలో ఇంకొల్లు మండలంలోని నాగండ్ల గ్రామంలో నాగండ్ల శ్రీనివాసరావు ఆర్ఎంపి డాక్టర్ సహకారంతో నాగండ్లలోని జాగర్లమూడి ఆంజనేయులు ఇంటి ఆవరణలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. 270 మందికి వైద్య పరీక్షలు చేసి సూచనలు, సలహాలు అందజేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు సుధాకర్

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో మంగళవారం ఆశా డే జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు జి సుధాకర్ పాల్గొని మాట్లాడారు. ఆశ కార్యకర్తలకు పని భారాన్ని తగ్గించాలని, పనికి తగిన వేతనం అందించాలని కోరారు. ఆశాల నియామకంలో రాజకీయ ప్రమేయం ఉండకూడదని, వేతనాలు పెంచి సకాలంలో అందజేయాలని పలు రకాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించేంతవరకు సిఐటియు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు వైద్యాధికారి సిహెచ్ రామలక్ష్మిని కలిసి కార్యకర్తల సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ సభ్యులు ఉన్నారు.

15 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'కు సిద్ధం కావాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమం ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పాఠశాలల పీఈటీలు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకు గ్రామస్థాయిలోనూ, జనవరి 2 నుంచి 15 వరకు మండల స్థాయిలోనూ ఈ పోటీలు జరుగుతాయని అన్నారు. 15 ఏళ్ల వయసు నుంచి ప్రతి ఒక్కరూ ఈ క్రీడా పోటీల్లో పాల్గొనవచ్చునని అన్నారు. అందుకు ఇప్పటికే సచివాలయం సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ కూడా నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. కబడ్డీ, కోకో, క్రికెట్, వాలీబాల్ 20 క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే క్రీడా మెటీరియల్ కూడా అందుబాటులోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

మార్పులపై ఉత్కంఠ

(మొదటిపేజీ తరువాయి)

సిట్టింగు స్థానాల్లో గెలిచే పరిస్థితి లేకపోయినప్పటికీ వారిని ఇతర స్థానాలకు మార్చుతున్నారు. కొందరిని మాత్రం అనివార్యంగా పక్కనబెడుతున్నారు. జిల్లాలో మొదటి దఫా నిర్ణయాల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు, అద్దంకి ఇన్‌ఛార్జిగా ఉన్న బాచిన చైతన్యను తప్పించారు. సంతనూతలపాడుకు మంత్రి మేరుగ నాగార్జున, కొండపికి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను, అద్దంకిలో పాణెం హనిమిరెడ్డిని నియమించిన సంగతి తెలిసిందే. అయితే మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఇది బలవంతపు నిర్ణయంగానే ఉన్నప్పటికీ పార్టీ ఆదేశాలు శిరోధార్యమని ప్రకటించారు. కొండపిలో పోటీకి సిద్ధమన్నారు. పార్టీ అధికారంలోకి రావాలంటే పార్టీ నిర్ణయాలు అమలు చేయక తప్పదన్నారు. తప్పించిన నేతలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. వీరి భవిష్యత్ ఏమిటనేది చర్చగా మారింది. రానున్న కాలంలో పార్టీలోనే విధేయులుగా పని చేస్తారా? లేక పక్క పార్టీలకు వెళ్లి టిక్కెట్ల కోసం ప్రయత్నాలు చేస్తారా? అనేదీ చూడాలి. ప్రస్తుతం అద్దంకి నుంచి తప్పించబడిన బాచిన చైతన్య తీవ్ర అసంతృప్తిగానే ఉన్నారు. ఆయన భవితవ్యం ఏమిటనేదీ చూడాలి. ఇదిలా ఉంటే రేపోమాపో జరిగే మార్పులపై ఉత్కంఠ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపిలో భారీ మార్పులు జరుగుతాయని వైసిపి అగ్రనేత వైవి.సుబ్బారెడ్డి ప్రకటించారు. జిల్లాలో మిగతా స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. వైపాలెంలో గుంటూరు జడ్పీ చైర్మన్ పేరు తెరపైకి వచ్చింది. అయితే అక్కడ ఇంకా ఎవరినీ ఖరారు చేయలేదు. మరోవైపు స్థానిక నేతలు మాత్రం ఆదిమూలపు సురేష్‌నే కోరుకుంటున్నారు. పార్టీ నిర్ణయం ఏమిటనేది చూడాలి. ఇక్కడ అభ్యర్థిపై ఇంకా తర్జనభర్జన కొనసాగుతోంది. కనిగిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్‌కు సామాజికయాత్ర సందర్భంగా టిక్కెట్టుపై స్పష్టత ఇచ్చారు. అయితే ఇప్పుడు మళ్లీ మార్పులపై చర్చ సాగుతోంది. ఈయన భవితవ్యం ఏమిటనేదీ చూడాలి. అక్కడ పార్టీలో అసమ్మతులు తీవ్రంగానే ఉన్నాయి. మార్పు ఉంటుందా? ఆయన్నే కొనసాగిస్తారా? అనేది చూడాలి. మార్కాపురంలోనూ ఇదే పరిస్థితి. ఆయనకూ టిక్కెట్టుపై స్పష్టత ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ సందిగ్ధం ఏర్పడింది. అధిష్టానం మార్పుల్లో ఉంటారా? తప్పిస్తారా? అనే దానిపై అక్కడ చర్చ నడుస్తోంది. గిద్దలూరులో అన్నా రాంబాబు పూర్తి ధీమాతో ఉన్నారు. సామాజిక ప్రాధాన్యతల్లో అవకాశం వస్తుందని భావిస్తున్నారు. ఎందుకంటే మాజీ మంత్రి శిద్దా రాఘవరావును అద్దంకి వెళ్లాలని సూచించగా ఆయన నిరాకరించారు. దీంతో గిద్దలూరులో రాంబాబుకు కలిసొచ్చింది. ఆయనపై ఎలాంటి నివేదికలున్నాయనే విషయం పక్కనబెడితే సామాజిక అంశం ఆయనకు కీలకంగా మారింది. ఇక దర్శి విషయానికి వస్తే మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి దాదాపుగా అభ్యర్థిగానే కార్యక్రమాల్లో ఉన్నారు. పూర్తి ధీమాతో ఉన్నారు. అధిష్టానం ఆయన్నే ఖరారు చేస్తుందనే చర్చ స్పష్టంగా ఉంది. పార్టీ క్యాడర్‌కూ ఇదే సంకేతాలు వెళ్లాయి. అయితే సిట్టింగు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు ప్రత్యామ్నాయం చూపాకే దర్శిలో అభ్యర్థి విషయం వెల్లడించాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు చెబుతున్నారు. ఒంగోలులో బాలినేని విషయం చెప్పాల్సిన అవసరం లేదు. తన పుట్టినరోజు వేడుకల్లోనే తాను, మాగుంట జోడిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. మిగిలిన స్థానాలపై మార్పులు ఎలా ఉంటాయనే దానిపై అందరూ దృష్టి సారించారు. అధిష్టానం చేపట్టిన ఈ మార్పులపై జిల్లా నేతల పాత్ర ఏమిటనే దానిపైనా పార్టీవర్గాల్లో అయోమయం నెలకొంది. అభ్యర్థులు ఎవరన్నది పూర్తిగా అధినేత సిఎం జగన్ నిర్ణయంగానే కనిపిస్తోంది. దీంతో జిల్లా నేతల పాత్ర ప్రశ్నార్థకమైంది. ఇక్కడ నేతల సిఫార్సులు పనిచేయడం లేదు. జిల్లా నేతలను నమ్ముకుని టిక్కెట్టు కోసం ప్రయత్నాలు చేసిన వారికి నిరాశే కనిపిస్తోంది. టిక్కెట్ల ఎంపికలో తమ ప్రాధాన్యతపై జిల్లా నేతలూ అంతర్మథనం చెందుతున్నారు. చేసే మార్పులు కనీసం వీరికి చెబుతున్నారా? లేదా? అంటే చెప్పడం లేదనే మాటే వినిపిస్తోంది.

లోకేష్‌తో పాదయాత్రలో పాల్గొన్న సజ్జా వెంకటేశ్వర్లు

లోకేష్ పాదయాత్రలో సజ్జా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీరాల: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో టిడిపి నాయకులు సజ్జా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. మంగళవారం పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న యువకులం పాదయాత్రలో ఆయన నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ పాదయాత్రలో ఆయన నియోజకవర్గంలో పర్యటించారు. తెలుగుదేశం పార్టీని చీరాల నియోజకవర్గంలో బలోపేతం చేసి పార్టీ జెండా ఎగరవేసేందుకు నాయకులు, కార్యకర్తలు అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.

CHANGE OF NAME

I, **KARAMSETTY VENKATA GURU SATYANARAYANA,** S/o. Bala **Gurunadham Karamsetty**, resident of D. No. 01-01-252, RK Challas Apartment, Mangamur road, Ongole,-523001, Prakasam District- A.P., here by declare that my **Father** name is wrongly entered in my Passport bearing No: L4103432 is **BALAGURNADHAM KARAMSETTY** instead of **BALA GURUNADHAM KARAMSETTY** due to oversight, and his correct name is **BALA GURUNADHAM KARAMSETTY** I here by declare the above particulars are true vide affadavit dated 12-12-2023 before Public Notary, Ongole.

ప్రజాశక్తి
3
బుధవారం 13 డిసెంబర్ 2023

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'

- అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి
- అధికారులకు జేసీ ఆదేశం

కొత్తపట్నంలో క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంపిపి అంజిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ 'ఆడుదాం ఆంధ్రా'కు సంబంధించి జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలోని అన్ని క్రీడలకు సంబంధించి పురుషులు, మహిళా టీమ్‌లను పూర్తి స్థాయిలో ఏర్పాటయ్యేలా చూడాలని ఎండిఒలను ఆదేశించారు. ఈ ప్రక్రియపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. స్వమిత్వ సర్వేలో ఉన్న గ్రామాలను విస్తరణ అధికారులు ప్రతి రోజూ ఒక గ్రామాన్ని సందర్శించాలన్నారు. కచ్చితత్వంతో ఈ సర్వే జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్వమిత్వ సర్వేపై గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను ఇచ్చిన షెడ్యూలు ప్రకారం నిర్వహించాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామాలలో డ్రైనేజీ క్లీనింగ్, రోడ్ల వెంట చెత్తకుప్పలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని జెసి స్పష్టం చేశారు. పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రాల నిర్వహణ మెరుగుపడాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీలలో ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి ఎంపిడిఒలందరూ ఏరియా ఆఫీసర్స్ ఫీల్డ్ విజిట్ యాప్‌లో ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జెసి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఒ బి.జాలిరెడ్డి, డిపిఒ జివి నారాయణ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మర్దన్ అలీ, హౌసింగ్ పీడీ ఈ. పేరయ్య, డ్వామా పీడీ కె.శీనారెడ్డి, సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ, బిసి సంక్షేమ అధికారి అంజల, ఇతర అధికారులు పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ రామచంద్రరావు కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిపిఒ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులను రిజిస్ట్రేషన్‌లో వెనుకబడి ఉన్నట్లు చెప్పారు. మండల పరిధిలోని 15 సచివాలయాల పరిధిలో 3,420 మందిని రిజిస్ట్రేషన్ చేయాల్సిఉందన్నారు. ఇప్పటివరకు 2,227 మందికి రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. నూరు శాతం రిజిస్ట్రేషన్లు పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సుందర రామయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. **కొత్తపట్నం :** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపిడిఒ సుజాత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు క్రీడా సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి అంజిరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరిలో క్రీడా స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశ్యంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బివి.రమణారావు హై స్కూల్ పిఇటి సాయికిషోర్ , గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహిళకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మినీలారీ ఢీకొన్న ఘటనలో ఓ మహిళకు గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరులోని పెద్దఖానా వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు కథనం ప్రకారం.. మార్టూరులోని రామ్ జనార్ధన్ కాలనీకి చెందిన తిక్కవరపు శోభారాణి ఇళ్లల్లో పని చేస్తుంది. రోజూ ఇళ్లలో పని చేయడానికి నడుచుకుంటూ వెళ్తుంది. అదే సమయంలో వెనక నుంచి మినీ లారీ ఢీకొట్టింది. దీంతో శోభారాణి తీవ్రంగా గాయపడింది. అదే సమయానికి అటుగా వెళుతున్న ఎస్ఐ శ్రీనివాసరావు గాయపడిన శోభారాణిని హైవే అంబులెన్సులో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-సిఎస్.పురం

తిరుపతిలోని ఎస్‌వి.వ్యవసాయ కళాశాలలో బాలికలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో సిఎస్‌పురంలోని కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పాల్గొంటున్నారు. అందులో భాగంగా కళాశాల కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ఆ విద్యార్థినులను అభినందించారు. ఆటల్లో బాగా రాణించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

మహిళలపై దాడులు పెరిగాయి

ప్రజాశక్తి -కనిగిరి

రాష్ట్రంలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని తెలుగు మహిళలు పేర్కొన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్ మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్తీర్ణం, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాల్లో రెండో స్థానంలో ఉందన్నారు. ఏపీలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా చోటు చేసుకున్నాయన్నారు. ఈ సమావేశంలో తెలుగు మహిళా నాయకులు కరణం అరుణ, వాజీదా బేగం, నామా పార్వతి, నారాయణమ్మ, కందుల నీరజ, కరాటపు స్వప్న, నల్లబోతుల దొరసాని, సూరపురాజు తులసి, ఫాతిమా, వెంకట లక్ష్మీ, ధన, దుర్గ, లక్ష్మీ, నాగేశ్వరి, అంజమ్మ, అమల పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

ఆర్‌టిసి కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని, పాత బకాయిలు చెల్లించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగలవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎంయు నాయకులు మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులకు అరియర్స్ చెల్లించాలన్నారు. పింఛను ఆప్షన్ ఎంచుకొనేందుకు గడువు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు కార్యదర్శి మహమ్మద్ అలీ, జోనల్ నాయకులు ఎంకె. బాషా, సిహెచ్. శేష కుమార్, కాశిరెడ్డి, డిపో అధ్యక్షుడు జివి. నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రామకష్ణ, సత్తార్, సోమయ్య, శేషగిరి, మస్తాన్ వలి, ఖాదర్ బాషా, బికె. రావు, ప్రభాకర్, డేనియల్, మజ్నువలి, ఆర్ఎస్ రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తహశీల్దార్లతో సమావేశం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

గిద్దలూరు రెవెన్యూ కార్యాలయంలో ఆరుమండలాల తహశీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. గిద్దలూరు తహశీల్దారు డి.సీతారామయ్య అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానం, అనుసరించాల్సిన మార్గదర్శక సూత్రాలపై సమీక్షించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రాన్ ఓటింగ్ యంత్రం (ఈవీఎం) ద్వారా ప్రయోగాత్మంగా ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్

మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గఫార్

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ అభివద్ధికి సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. ఒంగోలు నగర కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి సురేష్‌ను అబ్దుల్ గఫార్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛంతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ అభివద్ధి సంబంధించిన పలు విషయాల గురించి చర్చించారు. సందర్భంగా అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సురేష్ మాట్లాడుతూ పాత బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి సురేష్ తెలిపారు.

ఆశా వర్కర్లపై పనిభారం తగ్గించాలి

వినతి పత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు

ప్రజాశక్తి-పామూరు

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, యాప్‌లు, రికార్డుల పని భారం తగ్గించాలని సిఐటియు మండల కార్యదర్శి కె. మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ మేరకు బొట్లాగుడూరు వైద్యశాల వైద్యుడు డాక్టర్ విజయ్‌కుమార్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రిటైర్డ్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలన్నారు. జీతంలో సగ భాగం పెన్షనుగా ఇవ్వాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిషారం కోసం ఈనెల 14, 15తేదీల్లో కలెక్టర్ కార్యాలయం వద్ద వంట-వార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లు అందరూ పాల్గొని వంటా,వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.అంకమ్మ, అరుణ, అల్లాభక్స్ తదితరుల పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న శిద్దా దంపతులు

లక్ష విరాళం అందజేసిన శిద్దా

చీమకుర్తి : గాంధీనగర్‌లోని కోదండరామస్వామి ఆలయ పున:నిర్మాణానికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు రూ.1లక్ష విరాళం అందజేశారు. హరిహరక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశేష పూజలు నిర్వహించి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆలయం అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి చిరంజీవి పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌తో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

మంత్రిని కలిసిన కొండపి వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కొండపి

వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా మంత్రి ఆదిమూలపు సురేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు ఒంగోలులో మంత్రి సురేష్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలు వైసిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తేవాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-పిసిపల్లి

గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని, అత్యవసరమై పోలీస్ డైల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎస్ఐ జి.కోటయ్య తెలిపారు. మండలంలోని వాకంవారిపల్లి, మురుగుమ్మి గ్రామాల్లో మంగళవారం పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గతంలో నేరచరిత్ర కలిగిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురికావద్దన్నారు. అపరిచితులకు సెల్‌ఫోన్ ఇవ్వడం, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌లో ఒటిపిలు అడిగినప్పుడు చెప్పవద్దని గ్రామస్తులకు సూచించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచారిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మురుగుమ్మిలో ఆదివారం ఇద్దరు వృద్ధులను ఇంట్లో నుంచి బయటకు గెంటివేసిన విషయంపై ఆరా తీశారు.

విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ ప్రకాశరావు

ప్రతిభ చాటిన విద్యా కిడ్జ్ చిన్నారులు

ప్రజాశక్తి-చీరాల

కుంగ్‌ఫూ, కరాటే స్టేట్ ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో చీరాల విద్యాసంస్థల విద్యా కిడ్జ్ స్కూల్ విద్యార్థులు 17 బంగారు పతకాలు, 2 వెండి పతకాలు సాధించారు. ఈ నెల 10వ తేదీన నందిగామలో జరిగిన ఫోర్త్ నేషనల్ లెవెల్ కుంగ్‌ఫూ, కరాటే స్టేట్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ జరిగింది. ఈ పోటీలకు సుమారు 18 స్కూల్స్ పాల్గొనగా అందులో విద్యా కిడ్జ్ స్కూల్ విద్యార్థులు బంగారు పతకాలు, వెండి పతకాలు, ఓవర్ ఆల్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్పును సాధించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక విద్య స్కూల్లో పతకాలు సాధించిన విద్యార్థులను, విద్యా కిడ్జ్ కో ఆర్డినేటర్ సోనియా యాస్మిన్, కోచ్‌గా వ్యవహరించిన కె నాగేశ్వరావు, విద్యా సంస్థల చైర్మన్ ప్రకాశరావు అభినందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు యోగా, కరాటే, కుంగ్‌ఫూ, సంగీతం, నృత్యం వంటి వాటిలో విద్యార్థులను ప్రోత్సహించటం తమ విద్యా సంస్థల ప్రత్యేకత అన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళితుల నిరసన

తహశీల్దారు కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-బల్లికురవ

కూకట్లపల్లి దళితుల భూముల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయం ముట్టడించారు. తహశీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. తహశీల్దారు సరైన సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తించారు. ఇందుకు నిరసనగా ఆఫీసు లోపలికి ఎవరూ వెళ్లకుండా అడ్డుకున్నారు. తహశీల్దారు బల్లికురవ పోలీసులను పిలిపించి బెదిరించడానికి ప్రయత్నం చేసినా బెదరకుండా అడ్డు తొలగేది లేదని పేదలు తెగేసి చెప్పారు. దీంతో పోలీసులు ఎమ్మార్వోతో, ఆందోళనకారులతో చర్చించారు. 15రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని తహశీల్దారు ఇచ్చిన హామీ మేరకు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. గత సంవత్సరం కాలం నుంచి కూకట్లపల్లి దళితులు తమకు ఇచ్చిన డీకే భూములు అన్యాక్రాంతమై అగ్రకుల పెత్తందారులు దౌర్జన్యంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని, పిఒటి చట్ట ప్రకారం దళితుల భూములు దళితులకే ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని సిపిఎం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికైనా స్పందించకపోతే నిరవధిక ధర్నా చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సభ్యులు గొల్లపూడి అంజయ్య, కూకట్లపల్లి దళితులు వేల్పుల ఏబు, దాసరి యోహాను, తంగిరాల సామేలు, తంగిరాల రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులెవరూ అధైర్య పడొద్దు

ప్రజాశక్తి-పర్చూరు

సకాలంలో జీతాలు అందకపోవడం, సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నేటికీ నెరవేర్చకపోవడం.. ఈ అంశాలపై తీవ్ర మనోవేదనకు గుర్తై అనంతపురం జిల్లా ఉరవకొండ మండలంలో పనిచేస్తున్న మల్లేష్ అనే ఉపాధ్యాయుడు సూసైడ్ నోట్ రాసి విషపు గుళికలు మింగడం బాధాకరమని హిందీ ఉపాధ్యాయ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు హనుమంతరావు తెలిపారు. ఈ విషయంపై హిందీ టీచర్స్ యూనియన్ తీవ్ర మనోవేదన చెందినట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజలు ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటి వారు కాబట్టి ఉద్యోగులు మనోధైర్యం కోల్పోకుండా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులెవరూ నిబ్బరం కోల్పోకూడదని ప్రకటన విడుదల చేశారు.

అంగన్‌వాడీల పోరుబాట

ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె కొనసాగుతుంది: సిఐటియు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య అన్నారు. మంగళవారం మార్టూరు తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన దీక్షలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగయ్య పాల్గొని సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలని, రిటైర్‌మెంట్ ప్రయోజనాలు రూ.5 లక్షలకు పెంచి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, హెల్పర్ ప్రమోషన్లకు నిబంధనలు రూపొందించాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయినవారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రిటైర్‌మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, నిలిచిపోయిన సూపర్‌వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తదితర న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గంగయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, రాజేశ్వరి, శాంతి, విజయలక్ష్మి మండల పరిధిలోని అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

మార్టూరులో మాట్లాడుతున్న సిఐటియు నాయకుడు గంగయ్య

పంగులూరు: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల సాధనకై అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇచ్చిన పిలుపులో భాగంగా, మంగళవారం పంగులూరులోని తహశీల్దారు కార్యాలయం ముందు అంగన్‌వాడీలు ధర్నా చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరవధిక సమ్మె చేస్తామని అంగన్‌వాడీలు నినదించారు. తొలుత ఈ సమస్యలపై నినాదాలు చేస్తూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి, అంగన్‌వాడీలు డి స్వర్ణలత, కల్పన, వరలక్ష్మి, ఆర్ ఇందిర, మాధవి, ప్రసన్న, సుజాత, శారద, రజిని, అనూష తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయ ఆవరణలో దాదాపు 150 మందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెను అంగన్‌వాడీ జిల్లా కోశాధికారి సిఐటియు అద్దంకి మండల అధ్యక్షురాలు జి శారద మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. యాప్‌ల పేరుతో తమను అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్నా మనోవ్యధకు గురి చేస్తున్నారని, ఈ ఒత్తిడితో కొంతమంది మృత్యు ఒడిలోకి వెళ్లారని అన్నారు. సమస్యలను పరిష్కరించేదాకా రాష్ట్ర వ్యాప్తంగా విధులను బహిష్కరించి వివిధ రూపాల్లో నిరసన తెలుపుతూ ఈ నిరవధిక సమ్మెలో పాల్గొంటామని శారద తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్ మంద రావమ్మ మాట్లాడారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా కార్యదర్శి పి తిరుపతిరెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, ప్రజాసంఘాల నాయకులు మన్నం త్రిమూర్తులు మద్దతు తెలిపారు.

సంతమాగులూరు: రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా, సంతమాగులూరు ప్రాజెక్ట్ పరిధిలోని సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలో ఉన్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రెండు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీలు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. సంతమాగులూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం ర్యాలీగా బస్టాండ్ సెంటర్ చేరుకుని మానవహారం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొని వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా తంగిరాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయమని, గత నాలుగు సంవత్సరాల నుంచి దశలవారీగా ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విధి లేని పరిస్థితులలో వారు రోడ్డు ఎక్కారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి నాగమణి, ఎస్‌కె మస్తాన్‌బి, బి నాగమల్లేశ్వరి, ఎస్తేర్‌రాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కోసం సెంటర్స్ క్లోజ్ చేసి సమ్మె నిర్వహించారు. ఏపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఈ సదర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ, రేపల్లె ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ సమ్మెలోకి వెళుతున్నట్లు సమ్మె నోటీసులు పలుదఫాలు ఇచ్చినా, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవటంతో తప్పని పరిస్థితుల్లో సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ ధరలు పెద్దఎత్తున పెరుగుతున్నాయని, అయినప్పటికీ వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలిచి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సిఐటియు రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, ఎన్ కృష్ణకుమారి, నిర్మల జ్యోతి, డి జ్యోతి, రజిని తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించనందునే సమ్మెలోకి దిగాల్సి వచ్చిందని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ పల్లపట్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు వై మేరీమణి, గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్ అన్నారు. మంగళవారం మండలంలోని పల్లపట్ల ప్రాజెక్ట్ ఆఫీస్ వద్ద ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసి సమ్మెను ప్రారంభించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్‌పై పని ఒత్తిడి పెరిగిందని, యాప్స్ పేరుతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోజువారీ ధరలు పెద్దఎత్తున పెరుగుతున్నా, వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. తెలంగాణ కన్నా రూ.1000 ఎక్కువ వేతనం ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం పచ్చి మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలిచి అంగన్‌వాడీలా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ సిఐటియు పల్లపట్ల ప్రాజెక్ట్ నాయకులు మల్లేశ్వరి, చెతన్య, మంగదేవి, బేబీరాణి, ఉషా, సిఐటియూ నాయకులు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని బాపట్ల జిల్లా సిఐటియు కార్యదర్శి జి ప్రతాప్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇంకొల్లు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెల కోసం జరుగుతున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిమాండ్లతో కూడిన అర్జీని అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు ఎ హైమావతి, అనిత, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు తహశీల్దారు కార్యాలయం ముందు అంగన్‌వాడీల మానవహారం

భట్టిప్రోలులో..

భట్టిప్రోలు: అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేపట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సమ్మెను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ సమ్మె కొనసాగింపుగా అన్ని మండల కార్యాలయాల వద్ద బుధవారం ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి అగస్టీన్, సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు పి మనోజ్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఉన్నారు.

మేదరమెట్ల: అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం కొరిశపాడు మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు 26 వేల రూపాయల శాలరీ, ప్రమాదవశాత్తు మరణిస్తే కారుణ్య నియామకం, 62 సంవత్సరాల వరకు పనిచేసే అవకాశం వంటి అంశాలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించేంతవరకు ఈ సమ్మె ఇలాగే కొనసాగుతుందని మండల సిఐటియు బాధ్యులు వై రవీంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేటపాలెం: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయపరమైన హక్కులు నెరవేర్చాలంటూ సమ్మెలోకి వెళ్లారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ ఇవ్వాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. చీరాల సిపిఎం కార్యదర్శి ఎన్ బాబూరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి వసంతరావు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ నాయకులు ప్రమీల రాణి, ఎ బ్యూలా, సౌజన్య, శిరీష, జ్యోతి, లక్ష్మి, పద్మ, నిర్మల, సులోచన అనూష, భూలక్ష్మి, అనిత ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

అద్దంకిలో..

రేపల్లెలో..

నిజాంపట్నంలో..

ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి 60వ జన్మదిన వేడుకలు వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బాలినేని నివాసంలో ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా బాలినేని అభిమానులు, సన్నిహితులు, అనుచరులు కదలివచ్చారు. నియోజకవర్గం నుంచీ పార్టీశ్రేణులు భారీగానే తరలివచ్చారు. ముఖ్యకార్యకర్తలు అందరూ వచ్చి బాలినేనికి శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకూ ఆయన నివాసం అభిమానులతో కిక్కిరిసిపోయింది. బాలినేని సతీమణి శచీదేవి, కుమారుడు ప్రణీత్‌రెడ్డి, కుటుంబసభ్యులు వేదికపై ఉన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే కరణం బలరాం, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, టిటిడి పాలకవర్గ సభ్యులు శిద్దా సుధీర్‌బాబు తదితరులు బాలినేనికి గుప్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట మాట్లాడుతూ బాలినేని తనకు 1991 నుంచి తెలుసన్నారు. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ప్రజాసేవకే అంకితమయ్యారన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ బాలినేని అందరికీ అభిమాన నాయకుడుగా ఎదిగారన్నారు. బాలినేని స్పందిస్తూ తాను రాజకీయాల్లో నిజాయతీగా పనిచేశానన్నారు. కుటుంబాన్ని కూడా పక్కనబెట్టి జనం కోసం పనిచేశానన్నారు. రాబోవు ఎన్నికల్లో మాగుంట, తాను పోటీ చేస్తామని, తమ జోడిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభిమానులు పెద్దపెద్ద కేక్‌లు, గజమాలలతో అభినందనలు చెప్పారు. పిడిసిసి బ్యాంకు చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె.ఆదెన్న, మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్లు వేమూరి సూర్యనారాయణ, వెలనాటి మాదవరావు, నాయకులు



బాలినేనికి శుభాకాంక్షలు చెబుతున్న వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి

కఠారి శంకర్, పులుగు అక్కిరెడ్డి, పటాపంజుల అశోక్‌కుమార్, కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, కార్పొరేటర్లు, పలువురు అధికారులు బాలినేనికి శుభాకాంక్షలు తెలిపారు.

కనిగిరి : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా హనుమంతునిపాడు జడ్‌పిటిసి డాక్టర్ దద్దాల నారాయణ బాలినేని కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సిఎస్.పురం : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకుడు కదిరి బాబూరావు బాలినేని కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా ఆప్టా వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశ్రీనివాస్ ఉన్నారు.

నాగులుప్పలపాడు : స్థానిక ఎంపిపి కార్యాలయంలో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి నలమలపు అంజమ్మ కష్ణారెడ్డి దంపతులు కేక్‌కట్ చేసి బాలినేనికి శభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీర్రాజు, కంచర్ల సుధాకర్ ,పి. కోటయ్య, పి.అంజిరెడ్డి ,జి.అశోక్ ,పొద పవన్,చిన్నం సురేష్ ,బాలకష్ణ, కాట్రగడ్డ శ్రీను పాల్గొన్నారు.

బేస్తవారిపేట : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, అర్ధవీడు జడ్‌పిటిసి చెన్ను విజయమ్మ, కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైసిపి నాయకులు అక్కి పుల్లారెడ్డి, శర్మ, బ్రాహ్మణపల్లె మాజీ సర్పంచి రామనారాయణరెడ్డి, మాజీ సర్పంచి అంబవరం నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముక్తేశ్వర దేవస్థానం ఆవుల కోటిరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గిద్దలూరు : మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి నియోజక వర్గ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు పెట్టారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఒంగోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని జడ్‌పిటిసి జిల్లా సంఘం అధ్యక్షుడు, వెలిగండ్ల జడ్‌పిటిసి గుంటక తిరుపతిరెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో వెలిగండ్ల ఎంపిపిపి రామణ మహాలక్ష్మి, మాజీ జడ్‌పిటిసి రామన్న తిరుపతిరెడ్డి ఉన్నారు

బాలినేనికి శుభాకాంక్షలు చెబుతున్న జడ్‌పిటిసి దద్దాల

కృతజ్ఞతాభివందనాలు : బాలినేని

తన పుట్టినరోజు సందర్భంగా అభినందనలు తెలిపిన అందరికీ కతజ్ఞతాభివందనాలు తెలుపుతున్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఎంతో ప్రేమ, అభిమానంతో వచ్చి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మిత్రులు, అభిమానులు, అందరికీ పేరు పేరునా కతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. తనను ఆశీర్వదించిన పెద్దలందరికీ నమస్కారాలు తెలుపుతున్నట్లు చెప్పారు. మీరు చూపుతున్న అభిమానం వెలకట్టలేనిదన్నారు.

బాలినేనికి కేక్ తినిపిస్తున్న డిప్యూటీ మేయర్ బుజ్జి, మేయర్

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను వ్యతిరేకిస్తూ ఒంగోలు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం నిరసన తెలిపారు. జిల్లా కోర్టు ఎదుట రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేస్తే సివిల్ కోర్టు పరిధిలో ఎలాంటి కేసులూ ఉండన్నారు. ప్రజలు ఇబ్బందులు కలుగుతాయన్నారు. అందువల్ల తక్షణమే ఈ యాక్ట్‌ను రద్దు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నల్లూరి సత్యశ్రీనివాస్, జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు, న్యాయవాదులు నడిపినేని దేవకుమారి, గ్రేస్ కుమారి, నాగిశెట్టి సాంబశివరావు, లక్ష్మీనారాయణ, డిఎస్‌కె. చక్రవర్తి, పొదిలి శ్రీనివాసరావు, రవిబాబు, పి.బాబ్జి, డి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని పి.రాళ్లపల్లి గ్రామానికి చెందిన కేసరి వెంకటరామిరెడ్డి గత నెల 20న పొలంలో పనిచేస్తుండగా ప్రమాద వశాత్తు సజ్జొకంకుల మిల్లర్‌లో చేయిపడింది. దీంతో తీవ్రంగా గాయపడిన వెంకటరామిరెడ్డిని విజయవాడలోని వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి కనిగిరి నియోజక ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం వెంకటరెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, టిడిపి బిసిసెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గౌవదకట్ల పెద్దమాలకొండయ్య, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరిక్రిష్ణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రసాద్, తెలుగు రైతు మండల అధ్యక్షుడు మీనిగ కాశయ్య, కొండు విజయభాస్కర్‌రెడ్డి, కేసరి రమణారెడ్డి, పీట్ల లక్ష్మీనారాయణ, తగరం రాజారత్నం, టి.సుబ్రమణ్యం, ఖాజా సైరుద్దీన్, బాలకోటయ్య, గురవయ్య, కనిగిరి సింగిల్‌విండో మాజీఅధ్యక్షుడు బుడేసాహెబ్ పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

రూ.1.50 లక్షల విరాళం అందజేత

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం తూర్పుగంగవరం వద్ద ఉన్న గుంటి గంగ భవాని అమ్మవారి ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో దూపనైవేధ్యం కోసం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ రూ.1.50 లక్షల విరాళాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్త నన్నెబోయిన వీరాంజనేయులకు మంగళవారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వెంకాయమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వెంకాయమ్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుజ్జల యోగిరెడ్డి, గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం పేరుతో సంక్షోభ పాలన : ఉగ్ర

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు, మంగళ మాన్యంలో మన ఊరు -మన ఉగ్ర, బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. అనంతరం డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో సంక్షోభ పాలనను సాగిసుందన్నారు. ప్రజల గోడు పట్టని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు వివిఆర్.మనోహర్రావు, షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, బుల్లా బాలబాబు, పచ్చవ చంద్రశేఖర్, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి.నారాయణ, పాలూరు సత్యం, ఈదర రవికుమార్ పాల్గొన్నారు **పొదిలి :** వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి తెలిపారు. పొదిలి పట్టణంలోని విశ్వనాధపురం 7,8 వార్డుల్లో బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకటనారాయణ రావు, టిడిపి నాయకులు మిగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, యర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, న్యాయవాది ఎస్‌ఎం.బాషా, మాజీ సర్పంచి స్వర్ణ గీత, నాయకులు ఎస్‌కె.రసూల్, శామంతపూడి నాగేశ్వరరావు, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జ్యోతి మల్లికార్జున పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ధర్నా నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

పోస్టల్ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తపాలా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ పోస్టాఫీసు ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సివిల్ సర్వేంట్ హోదా వెంటనే ఇవ్వాలన్నారు. 12, 24, 36 అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరారు. గ్రూపు ఇన్సూరెన్స్ రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. గ్రాడ్యూటి రూ. 5 లక్షలకు పెంచాలన్నారు. ఈ కార్యక్ర మంలో తపాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. **పెద్దదోర్నాల :** పోస్టల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పోస్టల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ టార్గెట్స్ పేరుతో జిడిఎస్ ఉద్యోగులపై వేధింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పోస్టల్ ఉద్యోగులు తదితరుతు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి నేత నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మూలగుంటపాడు పంచాయతీలో బాబు ష్యూరిటీ,భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందన్నారు. చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేయడానికి తప్ప ఈ ప్రభుత్వం ఏమి చేయలేని పరిస్థితిలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీమకుర్తి కష్ణ, సన్నె బోయిన శ్రీనివాసులు నాయుడు, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, షేక్ సనావుల్లా షేక్ సంధానిబాషా, కనిగిరి వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరావు, సుదర్శి ప్రసాదరావు, శీలం చంటి, కల్లగుంట నరసింహ, నరాల సుధాకర్, మోటుపల్లి వెంకటేశ్వర్లు, చిగురుపాటి శేషగిరిరావు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

సచివాలయ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడు మండలంలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పొట్లపాడు, కురిచేడు, కల్లూరు గ్రామాలలో నిర్మించిన గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. విద్యుత్ సౌకర్యం, నీటి సౌకర్యం లేకుండా ఈ భవనాలను ప్రారంభించడం విశేషం. అనంతరం పొట్లపాడులో ఇటీవల కరెంట్ షాక్‌తో మరణించిన శ్రీను కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చెక్కు అందచేశాడు.ఈ కార్యక్రమంలో కురిచేడు ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, మాజీ ఎంపిపి మేరువ సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ యన్నాబత్తుల సుబ్బయ్య, వైసిపి సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, నాయకులు బెల్లం చంద్రశేఖరరావు, మేరువ పిచ్చిరెడ్డి, ఎంపిటిసి బుల్లం వెంకట నరసయ్య, ఆవుల వెంకటరెడ్డి, మేరువ పిచ్చిరెడ్డి, మాజీ జడ్పిటిసి వరికూటి వెంకటేశ్వర్లు, దర్శి వైసిపి నాయకులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై సమీక్ష

ప్రజాశక్తి-కొండపి

ఈ నెల 9 వరకూ వచ్చిన అన్ని క్లెయిమ్స్‌ను 25 నాటికి పూర్తి చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారధముని తహశీల్దార్లకు సూచించారు. స్థానికకార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని బిఎల్ఓలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో ఓటర్ల జాబితాపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారధముని మాట్లాడుతూ డబుల్ ఎంట్రీ ఓట్లు ఉన్నట్లు నోటీసులు వచ్చాయని వాటిని వెంటనే ఫీల్డ్‌లోకి వెళ్లి పరిశీలించి డబుల్ ఎంట్రీ ఉంటే ఫాం-7 పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నాయకులు, అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ పాలన సాగిస్తున్నట్లు జగనన్న ఫౌండేషన్ అధ్యక్షుడు వారా వీర్రాజు తెలిపారు. మండల పరిధిలోని పోతవరం గ్రామంలో ఏపి నీడ్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ, వైస్ ఎంపిపి కన్నా రాధ, సర్పంచి శీలం రేణుక, వైసిపి నాయకులు నలమలపు కష్ణారెడ్డి, పి. శ్రీమన్నారాయణ, కొమ్మూరి సుధాకర్ , ఎంపిటిసి పొద పవన్ , వినోదరాయిని పాలెం సర్పంచి జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు. **కొనకనమిట్ల :** మండల పరిధిలోని తువ్వపాడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు నిరంతరంగా సంక్షేమ పథకాలు అందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మురళీ కష్ణ, జడ్పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసిపి మండల కన్వీనర్ మోరశంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, వైస్ఎంపిపి గొంగటి జెనిఫా, సర్పంచి చెరుకూరి శిలువమ్మ, నోడల్ అధికారి రావూరి జనార్ధన్, శ్రీనివాస్‌రెడ్డి,పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** మండల పరిధిలోని నరసాయిపాలెం గ్రామంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్,రవి పాల్గొన్నారు. .

మాట్లాడుతున్న వీర్రాజు

గ్రాండ్ క్రిస్మస్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 13న మండల సమైక్య సేవకుల నిర్వహణలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా గ్రాండ్ కిస్మస్ వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో అంతర్జాతీయ ప్రసంగీకులు బ్రదర్ శామ్యూల్ కర్మోజీ, రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి, దోర్నాల ఉప సర్పంచి డి. రసూల్, పాస్టర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు యలకపాటి ఇశ్రాయేలు, యూనియన్ ప్రెసిడెంట్ సింగా రాజేష్, వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, పాస్టర్స్ యూనియన్ సెక్రటరీ బుట్టి దిలీప్ కుమార్, సలహాదారులు చాట్ల గంగయ్య, మేడిపల్లి అశోక్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చాట్ల యిర్మియా, పూర్ణకంటి జేమ్స్, సింగా ఏసన్న, యలకపాటి ప్రేమన్న, జజ్జా నాగయ్య, యలకపాటి రాజు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం సెక్షన్ పరిధిలో విజిలెన్స్ ఇఇ తోటశ్రీనివాసరావు, ఆపరేషన్ ఇఇ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో విస్తతంగా విద్యుత్ సర్వీసులను మంగళవారం తనిఖీ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు 36 బృందాలుగా ఏర్పడి 2,894 సర్వీసులను తనిఖీ చేశారు. నేరుగా విద్యుత్ వినియోగిస్తున్న ముగ్గురిని, అదనపు లోడు వినియోగిస్తున్న మూడు సర్వీసులను గుర్తించి వారికి రూ.1,10,000 అపరాధరుసుం విధించారు. ఈ తనిఖీల్లో చీమకుర్తి డిఇఇ వెంకట కృష్ణారెడ్డి, దర్శి డిఇఇ పిచ్చయ్య, పొదిలి డిఇఇ కె.శ్రీనివాసులు, దర్శి డివిజన్‌లోని ఎఇలు, చీమకుర్తి ఎఇశ్రీనివాసరావు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ విజిలెన్స్ ఇఇ తోట శ్రీనివాసరావు

'రైతు బజారు'కు శంకుస్థాపన

ప్రజాశక్తి-దర్శి

రైతుల పండిన పంటలను కొనుగోలు చేసేందుకు రైతు బజార్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. స్థానిక కురిచేడు రోడ్డులోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయ సమీపంలో రూ.80లక్షలతో నిర్మిస్తున్న రైతు బజారు కేంద్రానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తాము పండించే ధాన్యాన్ని రైతు బజార్ల ద్వారా అమ్ముకొని గిట్టు బాటు ధరలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ షేక్ షకీలా అమీన్ బాషా, ఎఎంసి మాజీ చైర్మన్, వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి,రాష్ట్ర కార్పొరేషన్ డైరక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్, చైర్‌పర్సన్ బత్తినేని వెంకటేశ్వర్లు, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గంజి వెంకటేశ్వరరెడ్డి, పోలయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

శంకుస్థాపనలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్లు

ఎనర్జీ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

తమను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఎనర్జీ అసిస్టెంట్లు ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, విద్యుత్ ఎల్‌డిసి శ్రీనుకు మంగళవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎనర్జీ అసిస్టెంట్ల యూనియన్ నాయకుడు వి.వెంకట కోటయ్య మాట్లాడుతూ ప్రొబేషన్ డిక్లరేషన్ జిఎస్‌డబ్ల్యుఎస్ ద్వారా చేసి ఎస్‌ఆర్‌లు ఓపెన్ చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు మాదిరిగానే 010 ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ గ్రామ చార్టును అనుసరించే విధంగా ఆదేశాలు ఇచ్చి ఎనర్జీ అసిస్టెంట్లను సచివాలయ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సిఎల్, ఇఎల్, మెడికల్, ఇతర సెలవులు సచివాలయ ఉద్యోగులకు అమలు చేస్తున్న విధంగానే ఎనర్జీ అసిస్టెంట్లకు కూడా అమలు చేయాలన్నారు. ఇహెచ్ఎస్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అసిస్టెంట్లు బి.వేమారెడ్డి, చేదూరి రవి, పి.పార్థసారథి, కె.దుర్గారావు, రక్షణబాబు, అంజిరెడ్డి, యర్రయ్య పాల్గొన్నారు.

జాన్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

టీ షర్టులు అందజేత

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

యర్రగొండపాలెంలో ఈనెల 14న రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో పెద్ద దోర్నాలలోని ట్రైబల్ స్కూల్ విద్యార్థులు పాల్గొననున్నారు. అందులో భాగంగా ఆ విద్యార్థులకు ఎవిఎం ట్రస్టు చైర్మన్ డాక్టర్ జె.జాన్ బాబు మంగళవారం టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ నాగశేషారావు, ఉపాధ్యాయులు పి.తులసి నాయక్, జి.ప్రతాప్ నాయక్, పి. రాంబాబు నాయక్, ట్రైబల్ స్టేట్ కోఆర్డినేటర్ సింగా నాగరాజు పాల్గొన్నారు.

రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దళిత యువకుడి మోజేష్ మృతి ఘటనలో ఎస్ఐ రాజేష్, సిఐ మారుతీకృష్ణను విధుల నుంచి తొలగించాలని, దళితులకు రక్షణ కల్పించలేని దళిత మంత్రి ఆదిమూలపు సురేష్ నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని ఎపిసిసి సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేడబలిమి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోజేష్‌పై ఎలాంటి క్రిమినల్ కేసులు లేకున్నా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. దీన్ని అవమానంగా భావించిన మోజేష్ పోలీస్ స్టేషన్ ఎదుటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. వైద్యశాలలో చికిత్స మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. మోజేష్ మృతికి కారకులైన ఎస్ఐ, సిఐలను విధుల నుంచి తపఇపంచాలని కోరారు. మృతుడి కుటుంబానికి 5 ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.

పంట నష్టపరిహారం అందించాలి

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లు మండలంలో దెబ్బతిన్న పొగ తోటలు, మిరప తోటలు, శనగ, మినుము పంటలను క్రాప్‌తో సంబంధం లేకుండా వెంటనే నమోదు చేసి రైతులకు, కౌలు రైతులకు వెంటనే పంట నష్టపరిహారంతో పాటు పంట బీమా సౌకర్యం కల్పించాలని ఇంకొల్లు మండల రైతు సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా రైతు సంఘం సభ్యులు కందిమల్ల రామకోటేశ్వరరావు, వీరవల్లి కృష్ణమూర్తి మండలంలోని గ్రామాలలో దెబ్బతిన్న పొగతోటలు, మిరప తోటలు, మినుము పైర్లను పరిశీలించారు. మండల కేంద్రమైన ఇంకొల్లుతో పాటు భీమవరం, కొనికి, దిద్దుకూరు, పావులూరు, పెద్దనక్కలపాలెం, నాగళ్ల గ్రామాలలో దెబ్బ తిన్న పంటలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారి గోడు వెళ్లబోసుకున్నారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ పొగతోటకు దాదాపు రూ.80,000 మిరప తోటకు రూ.లక్ష పైన ఇప్పటికే రైతులు ఖర్చు చేశారని అన్నారు. ప్రభుత్వం ఖరీఫ్ పంటల సమయంలోనూ రబీ సాగు సమయంలో ఈక్రాప్ సక్రమం గా చేయలేదని, ఆయా గ్రామాలలోని ఆర్థిక పరిధిలో లెక్కలు సరిగా లేవని అన్నారు. ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం, పంట బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వారి వెంట స్థానిక రైతు సంఘం నాయకులు మండల అధ్యక్షులు నార్నే సింగయ్య అన్నం ఆదియా, ఇంటూరి సుబ్బారావు, ముప్పరాజు శీను తదితరులు ఉన్నారు.

పంగులూరు: తుపాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలించి, నష్టం అంచనాలను తయారు చేసేందుకు వ్యవసాయ అధికారులు సమాయత్తమయ్యారు. మంగళ వారం మండలంలోని రామకూరు, కొండమంజులూరు గ్రామాల్లో పొలాల్లో తిరిగి నష్టం అంచనాలను తయారు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. నష్టాలను అంచనా వేయటానికి గ్రామస్థాయిలో టీములు ఏర్పాటు చేశామని, 18వ తేదీ వరకు పొలాల్లో సందర్శించి, వాస్తవ సాగుదారులను గుర్తించి, 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం జరిగిన రైతుల జాబితాను సిద్ధం చేస్తామని సుబ్బారెడ్డి తెలిపారు. 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు సామాజిక తనిఖీ కొరకు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో జాబితాను ఉంచుతామని, అభ్యంతరాలు ఉన్నట్లయితే పున: పరిశీలించి, 24వ తేదీ లోపు పంటల వారీగా రైతుల జాబితాలను ఉన్నతాధికారు లకు పంపిస్తామని సుబ్బారెడ్డి తెలిపారు. తుపాను వలన 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతులను గుర్తించి, వారి పేర్లు రైతు భరోసా కేంద్రాధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు నమోదు చేస్తున్నారని అన్నారు. 2023 రబీ సీజన్లో పంటలు సాగు చేసిన వారి వివరాలను,

పొగతోటను పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

పంటను నమోదు చేస్తున్నారని చెప్పారు. శనగ పంట సాగు చేసి నష్టపోయిన రైతులు తిరిగి పంట సాగు చేసుకునేం దుకు రాయితీపై విత్తనాలు కావాలంటే తప్పనిసరిగా పంట నమోదు చేసుకుని ఉండాలని చెప్పారు. పంట నష్టపోయిన రైతులు, పంట నమోదు చేయించుకోవాల్సిన రైతులు ఆయా రైతు భరోసా కేంద్ర అధికారులను కలిసి వెంటనే పంట నమోదు చేసుకోవాలని సుబ్బారెడ్డి కోరారు.

భట్టిప్రోలు: తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతులకు నష్టం జరగకుండా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే విధంగా పంట నమోదు కార్యక్రమం చేపట్టాలని భట్టిప్రోలు గ్రామ సర్పంచి దారా రవికిరణ్మయి అధికారులకు సూచించారు. భట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాల్లో ప్రారంభించిన పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వేలాది రూపాయలు వెచ్చించి కష్టపడి సాగు చేసిన పంట వర్షానికి నీటిపాలైందని, పంటలు దెబ్బతిన్న ఏ రైతూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం తక్షణ సహాయం విడుదల చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శివరామకృష్ణ, వీఆర్వో ప్రసాద్, వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

ఇంకొల్లు: మండల పరిధిలో దాదాపు 3,500 క్వింటాళ్ల శనగల రాయితీకి ప్రతిపాదనలు ఉన్నత అధికారులకు ఈపాటికి పంపినట్లు ఇంకొల్లు ఏవో తెలిపారు. 45 రోజులు పైబడిన, పూర్తిగా దెబ్బతిన్న పొగాకు తోటలను గుర్తించి, ఈక్రాపు నమోదైన వాటిని పరిహారం అందించనున్నట్లు తెలిపారు. దాదాపు 450 ఎకరాలు ఇప్పటికే దెబ్బతిన్న వాటిని గుర్తించినట్లు తెలిపారు. తిన్న మిరప తోటల లెక్కలు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆర్‌బికేల ద్వారా గుర్తించిన నమోదు చేస్తున్నట్లు తెలిపారు. అయిదు శనగలు ముందుగానే డబ్బు చెల్లించి ఈ క్రాప్ నమోదు చేసుకొని తీసుకోవాలని తెలిపారు. అసలే ఆలస్యం అయినందు వలన పంటలు రవి సాగు లేట్ అయితే దిగుబడులు తగ్గుతాయని వెంటనే విత్తనాలు పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని రైతులు వ్యవసాయ అధికారిని కోరారు.

అద్దంకి: ఈ నెల 18వ తేదీ లోపు పంట నష్టం నమోదు

రామకూరులో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి

పూర్తి చేయాలని అధికారులను తహశీల్దారు జివి సుబ్బారెడ్డి ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దారు మాట్లాడారు. అనంతరం వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ నష్టపోయిన రైతుల ప్రతి పొలాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని, పంట గణన పూర్తి అయిన తరువాత సోషల్ ఆడిట్ నిర్వహించి జాబితా ప్రచురిస్తామని తెలిపారు. రబీలో సాగు చేసిన పంటలు వెంటనే ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు. శనగ పంట నష్టపోయిన రైతులకు 80శాతం రాయితీపై శనగ విత్తనాలు అందిస్తామని తెలిపారు.

పర్చూరు: పర్చూరు సబ్ డివిజన్‌లో మిచౌంగ్ తుపానుకు నాలుగు మండలాల్లో సుమారు 69,951 ఎకరాల్లో వరి, పత్తి, మిరప, పొగాకు, మొక్కజొన్న, మినుము, జూట్, శనగ పంటలు దెబ్బ తిన్నాయని ఏడిఎ మోహనరావు తెలిపారు. ఈ పంట నష్టం వివరాలు ఈ క్రాప్ ద్వారా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క శనగ పంట పెరుగుదల దశలో ఉన్నది కాబట్టి, ఎవరైనా రైతులు శనగ పంటను తీసివేసి, ఈ క్రాప్ చేయించుకుంటే 80 శాతం సబ్సిడీ మీద శనగ విత్తనాలు ఇస్తామని తెలిపారు. సబ్ డివిజన్‌లో వేసిన వరికి హెక్టారుకు రూ.17 వేలు, మొక్కజొన్న రూ.12,500, మినుము రూ.10 వేలు, ప్రత్తి రూ.17 వేలు, పొగాకు రూ.10 వేలు, జూటు రూ.8,500, జొన్న రూ.8,500, కంది పంటకు రూ.10 వేలు ఇస్తారని తెలిపారు. పంట నష్టం వివరాలు ఈ నెల 18లోపు ఇవ్వాలని ఆర్బీకె సిబ్బందిని ఆదేశించారు. 22లోపు సోషల్ ఆడిట్ చేస్తామని తెలిపారు. ఫైనల్ లిస్టు రైతుల జాబితాను 26న సబ్మిట్ చేస్తామని తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్ చేయించుకుంటేనే నష్టపరిహారం ఇస్తారని తెలిపారు. ఏదైనా రైతుకు నష్ట పరిహారం గాని, పంట తీసివేసిన రైతుకు 80శాతం సబ్సిడీ మీద విత్తనాలు గానీ ఏదో ఒకటి మాత్రమే ఇస్తామని తెలిపారు. ఆర్బికె గ్రామాల వారీగా విఆర్ఓ, విఎఎలతో టీములు వేశామని తెలిపారు.

పాణ్యం హనిమిరెడ్డిని సన్మానిస్తున్న కోట శ్రీనివాస్‌కుమార్

వైసిపి ఇన్‌ఛార్జికి సత్కారం

ప్రజాశక్తి అద్దంకి

వైసిపి అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా పాణ్యం హనిమిరెడ్డి నియమితులైన సందర్భంగా సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి మాజీ చైర్మన్ కోటా శ్రీనివాస్ కుమార్ మంగళవారం గుంటూరు లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణా మాలపై కొద్దిసేపు చర్చించారు. ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు ఓటరు నాడి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, హనుమంతరావు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బాలినేని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దుంపా చెంచిరెడ్డి, యలమందారెడ్డి తదితరులు

ఘనంగా బాలినేని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు సంతనూతలపాడులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, సంతనూతపాడు సొసైటీ చైర్మన్ దుంపా యలమందారెడ్డి గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైఎస్ ఎంపీపీ టి రాగమ్మ, కో-ఆప్షన్ మెంబర్ రహమతుల్లా, వైసీపీ నాయకులు తన్నీరు మోహన్‌రావు తలారి కోటయ్య, కె నాగాంజనేయులు, ఉప సర్పంచ్ ఐవి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు పట్టాలు, వంట పాత్రలు అందిస్తున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు

యానాదులకు రెడ్ క్రాస్ సాయం

ప్రజాశక్తి-బాపట్ల

తుపాను కారణంగా అధిక వర్షాలకు ఇళ్లలోకి నీళ్లు చేరి ఇబ్బందులు పడుతున్న బాపట్ల పట్టణం 3వ వార్డు రాజీవ్ నగర్ కాలనీకి చెందిన 50 యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు వంట పాత్రలు, తార్పాలిన్ పట్టలు అందజేశారు. మంగళవారం రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి బిఎస్ నారాయణ భట్టు ఆధ్వర్యంలో యానాదుల నివాసాల వద్దకు వెళ్లి పూరిళ్ల పైకప్పునకు టార్పాలిన్ పట్టలు, హైజీన్ కిట్లు అందజేశారు. పదిమంది బాలింతలకు వంట పాత్రలను అందించారు. రాష్ట్ర రెడ్‌క్రాస్ సహకారానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారని భట్టు తెలిపారు. కార్యక్రమంలో యంసి సభ్యులు యండి సాదిక్, విపత్తుల డివిజన్ సమన్వయకర్త రమణబాబు, పి బాలకృష్ణ, భావనారాయణ, రెడ్‌క్రాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల్లో పంటి సమస్య పట్ల జాగ్రత్త వహించాలి

జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ వేమా అనిల్ కుమార్

ప్రజాశక్తి-పంగులూరు

పిల్లల్లో ఎదురయ్యే పంటి సమస్యల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ వేమ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం పంగులూరు లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ, నివారణ కార్యక్రమం కింద ఆయన పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థుల పళ్ల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సహజంగా పిల్లల్లో ఆరు నుంచి పది సంవత్సరాల లోపు పళ్లు ఊడిపోవడం, పళ్ళు పుచ్చిపోయి ఇబ్బంది పెట్టడం జరుగుతుందని, అలాంటి సమయాల్లో ముఖ్యంగా తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. క్యాల్షియం, విటమిన్ సి వంటివి విద్యార్థులకు తగుపాళ్ళలో అందించాలని, ఇవి లోపిస్తే పళ్లతో పాటు ఎముకల్లో కూడా సమస్యలు వస్తాయని అన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇచ్చే డేటా ఆధారంగా

విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి అనిల్

తాము ఏడాదికి రెండుసార్లు పాఠశాలలను సర్వే చేస్తుంటామని అనిల్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు తాగేందుకు వాడే నీరు, భోజనం తయారీలో వాడే నీరును పరిశీలిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు పంచాయతీ వారు అందించే ట్యాప్ వాటర్‌ని వాడాలని, అది ఎంతో శ్రేష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, సూపర్వైజర్ మదర్ షా, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, ఎమ్ ఎల్ ఏ పి పావని, ఏఎన్ఎం ఎస్తేరురాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధారాణి, ఉపాధ్యాయుడు మస్తాన్వలి, ఫ్లోరోసిస్ టెక్నీషియన్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా ప్లీనంను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జిల్లా ప్లీనం ఈ నెల 21వ తేదీన సంత నూతలపాడులోని సుందరయ్య భవన్లో జరుగు తుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విజ్ఞప్తి చేశారు. ఐద్వా మండల కమిటీ సమావేశం మంగళవారం మండల ఐద్వా అధ్యక్షురాలు బి పద్మ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఐద్వా నిరంతరం అనేక మహిళా సమస్యల మీద పోరాడుతున్నదని అన్నారు. మహిళల మీద జరుగుతున్న దాడులు, అత్యాచారాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేపట్టిందని, సమాజంలో ఉన్న సనాతన సాంప్రదాయాలు అంతరించాలని ప్రచార ఉద్యమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. సంఘసంస్కర్తలైన గురజాడ, జ్యోతిబాపూలే, అంబేద్కర్ లాంటి మహానేతల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సభలు సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నిర్వహించిన ఉద్యమాలు సమీక్షించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ ప్లీనంలో రూపొందించుకుం టామని తెలిపారు. ప్లీనం సమావేశానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి హాజరవుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, మహిళల మీద పడుతున్న దుష్ప్రభావాలు అనే అంశంపై ఆమె వివరిస్తారని తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి ఐద్వా ముఖ్య కార్యకర్తలంతా హాజరవుతారని, ఈ ప్లీనం సమావేశాల జయప్రదానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు కుంచాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఆగని భూ ఆక్రమణ..!

రెవెన్యూ అధికారులు హెచ్చరించినా ఫలితం శూన్యం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం ప్రాం తంలో భూ ఆక్రమణ దారులు బరితెగించారు. అధికారులు హెచ్చరించినా ఆక్రమణలు ఆగడం లేదు. ఓ ఆక్రమణ దారుడు రూ.3 కోట్లకు పైగా ఖరీదు చేసే ప్రభుత్వ భూమిలో పాగా వేశాడు. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు... మార్కాపురం కూతవేటు దూరంలో పట్టణ శివారులోని జంకె రామిరెడ్డి నగర్ ఆనుకుని కంభం-మార్కాపురం ప్రధాన రహదారిలో ఈ ఆక్రమణ జరిగింది. ఈ ప్రాంతం వేములకోట ఇలాఖాలో పరిధిలో ఉన్నా... పట్టణానికి ఆనుకుని ఉంది. సమీపంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల నిర్వహణలో ఉంది. ఖరీదైన ప్రభుత్వ భూమిని ఓ ఘనుడు కాజేసేందుకు గత కొంత కాలంగా పన్నాగం పన్నాడు. ప్రభుత్వ భూమిలో గుడి పేరుతో ఆక్రమణ మొదలుపెట్టాడు. వేములకోట ఇలాఖాలోని సర్వే నెంబరు 164లో 0.33 సెంట్ల విస్తీర్ణం కలిగిన ప్రభుత్వ భూమి మార్కాపురం-కంభం ప్రధాన రహదారి ఆనుకుని ఉంది. దీని వెనకాల ఆక్రమణదారుడి భూమి ఉంది. ప్రస్తుతం అక్కడ గజం స్థలం ధర రూ.15 వేలకు పైగా పలుకుతోంది. ఈ ప్రభుత్వ భూమిని

ఆక్రమిత స్థలం ఇదే...

కలుపుకుంటే వెనుక వైపున ఉన్న తన భూమికి ధర పలుకుతుందనే ఆలోచనతో ఆక్రమణకు బరి తెగించాడు. ప్లాట్లు వేసి అమ్మకానికి సిద్ధం చేశాడు. ఈ నెల 6వ తేదీన 'ప్రజాశక్తి' మినీలో రూ.3 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా' అనే శీర్షికతో కథనం వెలువడింది. దీంతో మార్కాపురం తహశీల్దారు మంజునాథరెడ్డి స్పందించారు. ఆక్రమణను అడ్డుకోవాలని విఆర్ఒ మల్లికార్జునకు ఆదేశిం చారు. అయితే.. తాజాగా ఆక్రమణ మరింత ఊపందుకుంది. ఆక్రమణ పనులు జరుగుతూ నే ఉన్నాయి. ఈ విషయం పై 'ప్రజాశక్తి' మరోసారి తహశీల్దారును వివరణ కోరింది. ఆయన తక్షణమే స్పందించి.. ఆక్ర మణ ఆపా లని విఆర్ఒను ఆదేశించారు. ఆక్రమణ ఆగని పక్షంలో ఆక్రమణదారుడిపై అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయాలన్నారు.

మార్కాపురం సిఐగా వెంకటేశ్వర్లు నియామకం

మార్కాపురం రూరల్: మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.వెంకటేశ్వర్లును నియమిస్తూ గుంటూరు రేంజ్ ఐజి జి.పాలరాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు మార్కాపురం సిఐగా పనిచేసిన భీమానాయక్ ఒంగోలులోని డిసిఆర్బీ విభాగానికి బదిలీ అయిన విషయం తెలిసిందే.. వెంకటేశ్వర్లు గతంలో మార్కాపురం గ్రామీణ ఎస్సైగా బాధ్యతలు నిర్వర్తించారు.

విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ - ఉత్సాహంగా జిల్లా మహాసభ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థి రంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రఅధ్యక్షులు కె.ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ జిల్లా 45వ మహాసభ ఉత్సాహ పూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ప్రారంభ సూచికగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో కూడిన ఎస్ఎఫ్ఐ జెండాను జిల్లా అధ్యక్షులు కె.విజయ్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేస్తున్నాయన్నారు. యూనివర్సిటీలను ప్రభుత్వ కార్యాలయాలుగా మారుస్తున్నారన్నారు. సంక్షేమ హాస్టళ్ళను సంక్షోభంలోకి నెట్టి సామాజిక

మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

యాత్ర చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థలన్నీ ప్రభుత్వ విధానాలతో ధ్వంసం అయ్యాయన్నారు. బతుకుదెరువుకు పనుల కోసం వలస వెళ్లినట్లు చదువుల కోసం కూడా వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. జిల్లా సమగ్ర అభివద్ధి కోసం, పరిశ్రమల ఏర్పాటు కోసం విద్యార్థులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో జరిగిన కార్యక్రమాలను సమీక్షించారు. నివేదికను జిల్లా కార్యదర్శి సిహెచ్ వినోద్ ప్రవేశపెట్టగా, హాజరైన ప్రతినిధులు నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

మెరుగైన జీవనోపాధి కల్పనకు చర్యలు

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

షెడ్యూలు కులాల వారికి మెరుగైన జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. భారీ సబ్సిడీతో సఫాయి కర్మచారీలకు మురుగు శుద్ధి వాహనములు సమకూర్చడమే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశం జిల్లాకు కేటాయించిన ఎనిమిది వాహనాలను మంగళవారం పాత జిల్లా పరిషత్ సమావేశ

వాహనాలను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

మందిర ప్రాంగణంలో లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ త్వరలోనే మరిన్ని వాహనాలు వచ్చేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, ఎస్.సి. కార్పొరేషన్ డైరెక్టర్ లింగంగుంట్ల రవిబాబు, ఎస్.సి. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, డిఆర్‌డిఏ, మెప్మా పీడీ టి.రవికుమార్, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి మాట తప్పినందుకే సమ్మె

- అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్

ప్రజాశక్తి-పొదిలి

అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా రూ.వెయ్యి వేతనం ఇస్తామన్న ముఖ్యమంత్రి జగన్ మాట తప్పినందుకే అంగన్‌వాడీలు సమ్మె బాట పట్టారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని పొదిలి ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద ధర్నా చేశారు. ఐసిడిఎస్ పొదిలి ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ అందరూ సెంటర్స్ మూసివేసి నిరసన తెలియజేశారు. సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం.శోభారాణి, లక్ష్మీదేవి, వెంకటమ్మ, యల్లమ్మ, శారద, షమీమ్‌లు పాల్గొన్నారు.

కొండపి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కాకర్ల గుంటూరు మస్తాన్, సిఐటియు మండల నాయకులు వై.రూబెన్, మేడికొండ శ్రీను సంఘీబావం ప్రకటించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్స్ మధురవాణి పోలమ్మ, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, కోటేశ్వరమ్మ, అరుణ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం దోర్నాల, పెద్దారవీడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మూసివేసి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు దోర్నాల పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడి దోర్నాల ప్రాజెక్టు నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకట లక్ష్మి, భారతి, మేరీ, సుజాత, పార్వతి, ఆదిలక్ష్మి, వై సుబ్బమ్మ, భాగ్యలక్ష్మి, ఉమా, శ్రీలత పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ చేశారు. అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మానవహారం చేశారు. ఈ సందర్భంగా తహశిల్దార్ కె రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం రఫీ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ మల్లేశ్వరి, పి సుభాషిని, సిహెచ్ పద్మ, సిహెచ్ సునీత, బేబీరాణి, సుజాత, అరుణ, కె.జయమ్మ, ఏ.నాగరాజుకుమారి, టి సత్యనారాయణ పాల్గొన్నారు.

వెలిగండ్ల: వెలిగండ్ల అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీలు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు రాయల మాలకొండయ్య మద్దతు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముక్కు మహాలక్ష్మి, సెక్టార్ లీడర్లు రఫియా, ఝాన్సీ, సౌజన్య పాల్గొన్నారు.

కనిగిరి: పట్టణంలో అంగన్‌వాడీలు మంగళవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి.కేశవరావు మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సీత, రజిని, మనోరంజిత, కొండమ్మ, లక్ష్మీరాజ్యం ,రజియా, కుమారి, రామసుబ్బులు, సౌందర్య, దీపిక, శైలజ పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న సిడిపిఓ

పొదిలిలో అంగన్‌వాడీల ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు ధర్నా చేశారు. కార్యక్రమంలో సిఐటియు, కెవిపిఎస్ జిల్లా నాయకులు టంగుటూరి రాము, వేశపోగు మోజేష్, ఐఎఫ్‌పియు నాయకులు వెంకటరావు, ఎఐటియుసి నాయకులు నూకతోటి పేరయ్య, అంగన్‌వాడి యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పిడుగురాళ్ళ క్రాంతి, బెల్లం శేషమ్మ పాల్గొన్నారు.

దర్శి: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగుతాయని సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీడీపీఓ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ యూనియన్ నాయుకురాలు రావెళ్ల అజిత అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. అనంతరం సీడీపీఓకు భారతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తాండవ రంగారావు, హనుమంతరావు, మంజుల వాణి, షేక్ ఫాతిమా, పార్వతి, విజయవాణి, ప్రశాంతి,బాలమ్మ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

యర్రగొండపాలెంలో అంగన్‌వాడీల ర్యాలీ

మద్దిపాడు: అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మండల కేంద్రమైన మద్దిపాడులో మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి మద్దిపాడు అంగన్వాడీ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, కార్యదర్శులు పల్లాపల్లి ఆంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు నల్లమలకు జయప్రద పాల్గొన్నారు.

బేస్తవారిపేట: బేస్తవారిపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అర్థవీడు, కంభం, బేస్తవారిపేట మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు మంగళవారం విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు వెంట ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సిఐటియు నాయకులు అన్వర్ భాష, ఏఐటీయూసీ నాయకులు షేక్ ఇబ్రహీం, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.